



**Bharat Ratna Dr. APJ Adul Kalam – Remembering the Missile Man on his death anniversary on 27-07-2026**




vivo V60 | ZEISS
23mm f/1.88 1/2000s ISO50
07/27/2026, 15:37




vivo V60 | ZEISS
23mm f/1.88 1/1650s ISO50
07/27/2026, 15:39

## శాస్త్ర సాంకేతిక రంగంలో భారత ఖ్యాతిని చాటిన మహనీయులు కలాం..

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), జూలై 27, ప్రభాతవార్త : శాస్త్ర సాంకేతిక రంగంలో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయులు భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ డా.ఏపీజే అబ్దుల్ కలాం అని మలినేని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు పేర్కొన్నారు. మండలంలోని పుల్లడిగుంట గ్రామం వద్దనున్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సభను కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ తో పాటు సిబ్బంది అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కలాం వర్ధంతి సభలో కళాశాల చైర్మన్



పెరుమాళ్ళు మాట్లాడుతూ.. డా.అబ్దుల్ కలాం కేవలం శాస్త్రవేత్త మాత్రమే కాకుండా దేశ యువతకు మార్గదర్శి, స్ఫూర్తి ప్రదాతని కొనియాడారు. క్షిపణి సాంకేతిక రంగంలో భారతదేశాన్ని స్వావలంబన దిశగా నడిపించి, ప్రపంచ దేశాల ముందు భారత ప్రతిష్ఠను మరింత పెంచిన మహనీయులని, ఆయన సేవలను గుర్తుచేశారు. రాష్ట్రపతి పదవిలో ఉన్నప్పటికీ నిరాడంబర జీవనం, దేశభక్తి, నైతిక విలువలు, విద్య పట్ల అంకితభావంతో కోట్లాది భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. యువత మంచి లక్ష్యాలు నిర్దేశించుకుని దేశాభివృద్ధికి తమవంతు పాత్ర పోషించాలని కలాం ఇచ్చిన సందేశం నేటికీ స్ఫూర్తిదాయక మన్నారు. విజ్ఞాన సమాజ నిర్మాణమే ఆయన కలని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు గొప్ప కలలను కనాలని వాటిని కార్యరూపంలోకి తీసుకురావాలని ఆయన ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. అప్పారావు, డైరెక్టర్ డా.కె. వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ డీన్ డా.పి.రమేష్ బాబు, ప్లేస్మెంట్ అధికారి కె.శ్వేత, వివిధ శాఖల హెచ్ఓడీలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
Scan to Read Full Paper

## మలినేనిలో కలాంకు ఘన నివాళి



వట్టిచెరుకూరు, జులై 27(ఆంధ్రప్రభ) : భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి కళాశాల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ గజమాలతో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్, చైర్మన్, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శప్రాయమని అన్నారు. సాధారణ కుటుంబం నుంచి దేశ అత్యున్నత పదవిని అధిరోహించి ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్ఠను చాటిన మహనీయుడిగా కలాం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. యువతే దేశ భవిష్యత్తు అనే విశ్వాసంతో వారి సామర్థ్యాలను వెలికితీయడానికి ఆయన జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా పరిశోధనలు, ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలు, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. చిన్న కలలు కనకండి... గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం అంకితభావంతో కృషి చేయండి అనే డాక్టర్ కలాం సందేశాన్ని ప్రతి విద్యార్థి జీవిత సూత్రంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు ,కళాశాల అధ్యాపకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ, యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహోన్నత వ్యక్తిత్వం డాక్టర్ కలాందని అన్నారు. సాంకేతిక విద్యతో పాటు నైతిక విలువలు, దేశభక్తి, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడే ఇంజినీర్లుగా ఎదగాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను ఆచరణలో పెడుతూ దేశాభివృద్ధికి తమ వంతు సేవలందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# దేశం గర్వించే మహోన్నత వ్యక్తి కలాం



మంగళగిరిలో నివాళులర్పిస్తున్న ఇబ్రహీం, ధనుంజయరావు తదితరులు



వట్టిచెరుకూరు: పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఛైర్మన్ పెరుమాళ్లు, ప్రిన్సిపల్ తదితరులు

**మంగళగిరి గ్రామీణం, మంగళగిరి టౌన్, న్యూస్‌టుడే:** దేశం గర్వించే మహోన్నత వ్యక్తి మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కలాం వర్ధంతి సందర్భంగా సోమవారం నియోజకవర్గాల వ్యాప్తంగా కార్యక్రమాలు జరిగాయి. మంగళగిరిలోని తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు గుత్తికొండ ధనుంజయరావు, తెదేపా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రియాజ్ తదితరులు పాల్గొని కలాం సేవలను కొనియాడారు. ఆయన్ను నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కలాంను రాష్ట్రపతిగా ఎంపిక చేయడంతో అప్పట్లో సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.

**దుగ్గిరాల:** చిలువూరులో తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, ఎంపీపీ షేక్ జబీన్, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు యేళ్ల జయలక్ష్మి, తోటకూర సీతారామయ్య, దుగ్గిరాల అలీనగర్‌లో హాజీ షేక్ సుభాని, ఈసుబ్, జున్నుఖాన్, ముర్తుజానగర్‌లో వైకాపా మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని శోభాదేవి ఆధ్వర్యంలో కలాం వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి.

**పెదనందిపాడు:** భారత దేశరక్షణ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, మాజీ రాష్ట్రపతి, ఏపీజే అబ్దుల్‌కలాం అని ప్రిన్సిపల్ వీరరాఘవయ్య తెలిపారు. ఆయన వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.